ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కరీంనగర్ fb.com/vaartha
Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 309 పేజీలు: 8+16 వెల: 6.50



కాలిఫోర్నియాలో భూకంపం
దక్షిణ కొరియా అధ్యక్షుడి కొంపముంచిన సతీమణి బ్యాగ్
5లో


## తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల

### 9న సచివాలయంలో సిఎం ఆవిష్కరణ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు6:** తెలంగాణ తల్లి రూపంపై సస్పెన్స్ వీడింది. ఈనెల 9న సచివాలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహనమూనా బహిర్గతమైంది. బంగారు అంచుతో కూడిన ఆకు పచ్చటి చీర, ఎరుపు రంగు జాకెట్, నుదుటన తిలకంతో తెలంగాణ తల్లి రూపుదిద్దుకుంది. చేతిలో మొక్కజొన్న వరి సజ్జలున్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు. మొత్తం 20 అడుగుల ఎత్తు వరకు విగ్రహం ఉండనుంది. రాష్ట్రంలోని సగటుమహిళను దృష్టిలోఉంచుకొని తెలంగాణ తల్లిని తీర్చిదిద్దినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జవహర్‌లాల్ నెహ్రూ ఫైనాన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఆ చిత్రానికి రూపకల్పనచేశారు. ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం తెలంగాణతల్లి కాంస్య విగ్రహాన్ని తయారు చేసింది. 17 అడుగుల విగ్రహాన్ని సిద్ధం చేసింది. విగ్రహాన్ని ఇప్పటికే సచివాలయం ప్రాంగణానికి తరలించారు. విగ్రహం ఎత్తు 17 అడుగులు కాగా కింది గద్దె మరో మూడు అడుగులతో రూపొందించారు. సుమారు ఐదున్నర కోట్ల రూపాయల వ్యయంతో తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించారు. పరిసరాల్లో ఫౌంటెన్ పచ్చికబయళ్లను తీర్చిదిద్దారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన >>2

# పోలీస్ అంటేనే భయపడాలి

### హోమ్ గార్డుల దినసరి భత్యాన్ని రూ.921 నుంచి రూ.1000కి పెంపు,

### వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ.100 నుంచి రూ.200కు పెంపు

### ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రద జీవితాన్ని కల్పిస్తాం

### డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు

### హోంశాఖ విజయోత్సవ వేడుకల్లో సిఎం రేవంత్‌రెడ్డి



శుక్రవారం హైదరాబాద్ హెచ్‌ఎండిఎ గ్రౌండ్స్‌లో జరిగిన హోంగార్డ్స్ కార్యక్రమంలో నియామకపత్రాలు అందిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో డిజిపి జితేందర్, ఇతర ఉన్నతాధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు6:** ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లు, కబ్జారాయుళ్లకు అండగా ఉండటం కాదని, పోలీస్ పేరు వినిపిస్తే నేరగాళ్లు భయపడేలా ఉండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు పోలీసుల తీరు కారణంగా అందరికీ చెడ్డ పేరు వస్తుందని, నేరగాళ్ల పట్ల కఠిన వైఖరి ప్రదర్శించాలన్నారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వచ్చి అమర్యాదగా ప్రవరిస్తే ముందు వారిని లోపల వేయాలని,అలాంటి వారిని ఉపేక్షించేది లేదని, నేరగాళ్లను చూసి పోలీసులు వెనక్కి తగ్గొద్దన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఏ ప్రజాప్రతినిధి అయినా పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని చెప్పారు. పేదలు, సామాన్యులు, బాధితులకు పోలీ సులు అండగా ఉండాలని చెప్పారు.

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా హోం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్‌ఎండిఎ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకలకు ఆయన హాజరై ప్రసంగించారు. సమాజంలో అత్యధికంగా కష్టపడేది పోలీసులు అని, అత్యంత విమర్శలు ఎదుర్కొనేది పోలీసులే అని అన్నారు. పోలీసులు ఎవ్వరికీ భయపడాల్సిన పనిలేని, ప్రోటోకాల్స్ ఎంత వరకు పాటించాలో అంతే పాటించాలని సూచించారు. ఒకనాడు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు పని చేసే పరిస్థితి... కానీ ఈ ఏడాదికాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావు లేకుండా సమర్థత ఆధారంగా అధికారుల నియామకాలు చేశామ >>2

## రోల్ మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం

### వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెడతాం

### యేడాదిలో రికార్డు స్థాయిలో 4.68 లక్షల దరఖాస్తులు పరిష్కారం

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారంగా త్వరలో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకురానున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ముసాయిదా చట్టానికి తుది మెరుగులు దిద్దుతున్నామనీ, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెడతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనఏడాదిలోపే రికార్డు స్థాయిలో 4.68 లక్షల ధరణి దరఖాస్తులు >>2

### 8న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

## కెసిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు6:** బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుఈ నెల 8న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు.ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్‌ఎస్ ప్రతినిధులతో ఆయన సమావేశం కానున్నారు. ఈ విషయాన్ని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ >>2

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు6:** గత బిఆర్‌ఎస్ పాలకులు చిన్నాభిన్నం చేసి అప్పుల కుప్పగా మార్చిన ఆర్థిక వ్యవస్థను ప్రజా ప్రభుత్వం గాడిలో పెట్టిందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి 3,69,200 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 2 లక్షల 88 వేల మంది పెన్షన్ దారులకు మార్చ్ ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నామన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.
గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పునకు ఈ >>2




# తెలంగాణలో ఇందిరాగాంధీ కలలుగన్న రాజ్యం

**అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం: మంత్రి పొంగులేటి**



**తిరుమల, డిసెంబరు 6, ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణలో ప్రజలకు అన్ని విధాలా మంచి చేస్తున్నామని, అభివృద్ధిపథంలో రాష్ట్రం నడుస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేసి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండటం తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇరురాష్ట్రాల్లో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

**బిసి కమిషన్ కార్యాలయంలో నివాళులు**

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దేశ వ్యాప్తంగా ఘనంగా జరిగింది. అందులో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలోనూ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ జి నిరంజన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచంలోనే అద్వితీయమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. ఆర్థిక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని, ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు. అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేశారని గుర్తు చేశారు.

# నికేష్‌కుమార్ కస్టడీ కోరుతూ ఎసిబి పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నీటి పారుదల శాఖ సస్పెండెడ్ ఎఈఈ నికేష్ కుమార్‌ను మరింత గా విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎసిబి అధికారులు శుక్రవారం నాడు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత మే నెల 30వ తేదీన లక్ష రూపా యలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కి జైలు పాలైన కేసులో సస్పెండ్ అయిన నికేష్ కుమార్‌ను గత నవంబర్ నెల 30వ తేదీన అక్రమాస్తుల కేసులో ఎసిబి అధి కారులు మరోమారు అరెస్టు చేయడం తెలిసిందే. నికేష్ కుమార్ వద్ద 17,73 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించిన ఎసిబి అధికారులు వీటిని జప్తు చేశారు. అ యితే ఈ కేసుకు సంబంధించి నికేష్ కుమార్‌ను మరింతగా విచారించే నిమిత్తం వారం రోజుల పాటు తమకు అప్పగించాలని ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కో ర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు నికేష్ కుమార్ తనకు బెయిల్ మంజూరు చేయాలని ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై ఎసిబి అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. నికేష్ కుమార్‌కు బెయిల్ ఇవ్వరాదని, అక్రమాస్తుల కేసులో అతన్ని విచా రించాల్సి వుందని ఎసిబి అధికారులు తమ పిటిషన్‌లో తెలిపారు.

# కెడబ్ల్యుడిటి విచారణ జనవరి 16, 17కు వాయిదా

**తెలంగాణ ఐఎ కు రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఎపికి ఆదేశం**

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ చైర్మన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్‌మోహన్‌రెడ్డి, జస్టిస్ తలపాత్రలు ఆంధ్రప్రదేశ్ దాఖలు చేయాలనుకుంటున్న ఐఎ విషయాన్ని నిర్ణయించడానికి జనవరి 16,17 తేదిలకు కేసును వాయిదా వేసింది. శుక్రవారం కెడబ్ల్యుడిటి విచారణఖు ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్, స ఇఎస్ వైద్యనాథన్ సీనియర్ న్యాయవాది రవీందర్‌రావు, కుష్వీందర్‌సింగ్‌వోహ్రా చేతననపాంటిట్ చేత ఆంధ్రప్రదేశ్ సాక్షి ఎకె గోయల్ క్రాస్ ఎగ్జామినేషన్ ముగిసింది. ఎపి న్యాయవాది జయదీప్ గుప్తా, ఉమాపతి, ఐఎస్‌డబ్ల్యుఆర్ యూనిట్ ఇంజనీర్లు కన్సలెంట్లు హాజరై ఐఎ విషయంలో అభ్యంతరం మరోమారుతెలిపారు. ప్రశ్నావళి లోని 215కు సమాధానంగా, పోలవరం గోదావరి నీటిని కృష్ణా నదికి మళ్లించడంపై గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డు యొక్క అంతర్‌రాష్ట్ర ఒప్పందం గురించి సాక్షికి తెలియదని వెల్లడించారు. 217కి సమాధానం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం- 2014 పదకొండవ షెడ్యూల్‌లో పేర్కొనబడనందున ఎఎంఆర్‌పిఎస్ఎల్‌బిసి ప్రాజెక్టను ప్రస్తుతమున్న,లేదా కొనసాగుతున్న ప్రాజెక్ట్‌గా పరిగణించడం లేదని వెల్లడించింది. డిసెంబర్ 2, 2024న తెలంగాణ దాఖలు చేసిన ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్ సంబంధించి చాలా చర్చలు జరిగాయి.

# రేవంత్ పాలనకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

## సుభిక్ష తెలంగాణ కోసం అహర్నిశలు కృషి

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ వంటివని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా పాలన విజయో త్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇతర కేబినెట్ మంత్రులకు పాలాభిషేకం చేశారు. ఉచితంగా బస్సుల్లో ప్రయా ణించే మహిళా ప్రయాణికులకు బస్సుల్లో మిఠాయిలు పంచి ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ సుభిక్షమైన తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 19గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని గతంలో వలే గడిలకు ఈ ప్రభుత్వం పరిమితం కాలేదని ఆమె అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళల,అణగారిన వర్గాలు, మైనార్టీలు, బహుజన ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా అనేక



పనిచేస్తున్నదని ఆమె తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందజేయడం గొప్ప అంశం అని ఆమె అన్నారు. రైతు రుణమాఫీతో, రెండువందల యూనిట్లు ఉచిత కరెంటుతో, రేవంతర్‌రెడి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆదరాబిమానాలు చూరగొన్నదని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళలకు రైతులకు యువకులకు పెద్ద పీట వేస్తుందని సునీత రావు అన్నారు. ఇటు బిజెపి వాళ్లకు అటు బిఆర్ఎస్ వాళ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాలను చూసి ఓర్వలేక తిక్కతిక్కగా మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పది సంవత్సరాలుగా చేసింది ఏముందని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో సికిం దరాబాద్ ప్రెసిడెంట్ పుస్తకాల కవిత ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభు ఉషశ్రీ మేడ్చల్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జయమ్మ స్టేట్ ఆఫీసు బేరర్స్ బ్లాక్ ప్రెసిడెంట్స్ డివిజన్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములను రాబందుల్లా లాక్కున్న బిఆర్ఎస్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంన

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** దళితుల భూములను రాబందుల్లా బిఆర్ఎస్ లాక్కుందని ధరణి పోర్టల్‌తో అనేక అసైన్డ్ భూములను గల్లంతు చేశారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. సిఎల్‌పిలో శుక్రవారం అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ సబ్బండ వర్ణాల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రూపొందిన తెలంగాణ తల్లి విగ్రహంపై బిఆర్ఎస్, కెటిఆర్ రాజకీయాలు చేయడం తగదని హితువు చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహంపై కేటీఆర్ విమర్శలు దేనికి? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌తో చెలగాటం ఆడవద్దని కెటిఆర్‌కు



బోధించారు. అంబేద్కర్ వర్ధంతి రోజు బిఆర్ఎస్ నిరసనలు దేనికి నిజానికి అంబెద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచింది బిఆర్ఎస్‌కాదా అని ఆయన ప్రశ్నించారు. అంబేద్కర్ పేరు మీద ఉన్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రద్దు చేసింది కేసీఆర్ కాదా అని ఆయన నిలదీశారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తా హామి నుంచి మొదలుకొని దళితబందు పేరుతో పదేళ్ల దళితులను అణగారిన వర్గాలను దగా చేసింది బిఆర్ఎస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారు అని ఆయన అన్నారు.గల్లీ పంచాయతీ పెట్టుకోవాలని బిఆర్ఎస్ చూస్తుంది అని విమర్శించారు.మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మమ్మల్ని అడుగడుగునా అడ్డుకున్నారని ఆయన అన్నారు. అది కేటీఆర్ మర్చి పోయినట్లు ఉన్నది అని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలే మరోసారి బుద్ధి చెప్తారు అని అడ్లూరి జోస్యం చెప్పారు. పదేళ్ల ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు అని ఆరోపిం చారు. ఇప్పుడు పర్యటన లు దేనికి.పదేళ్ల ప్రభుత్వం లో ఉన్నప్పుడు దీక్షా దివస్ ఎందుకు చేయలేదు. కేసీఆర్ కుర్చీ కోసం హరీశ్‌రావు, కేటీఆర్ పోటీ పడుతున్నారుని ఆయన భాష్యం చెప్పారు.

# సంధ్య థియేటర్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ చౌరస్తాలోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి)లో రవికుమార్ అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. ఈ తొక్కిసలాటలో రేవ తి (39) అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు తొమ్మిదేళ్ల శ్రీతేజ్ ఆసుపత్రిలో ఐసియు లో చికిత్స పొందుతుండడం విదితమే. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యం వుండడంతో పాటు సినిమా థియేటర్ వై ఫల్యం వుందని. హీరో అల్లు అర్జున్ ఆయన బాడీ గార్డులు ముందస్తు స మాచారం లేకుండా థియేటర్‌కు రావడం వల్ల ఈ ఘటన జరిగిందని పిటిషన్‌దారు తెలిపా రు. తొక్కిసలాటను నివారించలేక పోవడంలో పోలీసులతో పాటు సినిమా థియేటర్ నిర్వాహకులు ఘోరంగా విఫలం అయ్యారని వీరిపై చర్యలు తీసుకోవాలని, హీరో అల్లు అర్జున్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలికి ఐదు కోట్ల రూపాయల నష్టపరిహారం అందించాలని న్యాయవాది కోరారు. ఈ పిటిషన్‌ను ఎన్ హెచ్‌ఆర్‌సి విచారణకు స్వీకరించింది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు.. డ్రామా కంపెనీలు

## యేడాదిలో ఏమి సాధించారంటున్న ప్రజలు

## డైవర్షన్ కోసమే సిఎం రేవంత్ చిల్లర భాష

## మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

## సరూర్‌నగర్‌లో బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



ఇండోర్ స్టేడియంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈటల, ప్రేమేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదతరులు

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్), డిసెంబరు 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామా కంపెనీలు అని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేరన్నారు. ఈ ఎన్నికల్లో తాము ఇంకాస్త సరుకుని ఉండి ఉంటే బీజేపీకి మరో నాలుగు సీట్లు వచ్చేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలపై సరూర్‌నగర్, ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించే భారీ బహిరంగ ఏర్పాట్లను శుక్రవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాము ప్రధాని మోడీ వద్దకు వెళ్లి రాష్ట్రానికి ప్రాజెక్టులు ఎలా తీసుకురావాలి, ఎలా బాగు చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఏంటని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి, అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. కిషన్‌రెడ్డి సూసైడ్ చేసుకున్నా మూసీ ప్రక్షాళన ఆగదని అంటున్నావంటే రేవంత్ నీకు ఏం అవగా హన ఉన్నట్లు నువ్వేం మనిషివి అంటూ మండిపడ్డారు. సీఎంకు ఇంత అహంకారమా? ఎక్కడిదీ సంస్కృతి, కిషన్ రెడ్డి చరిత్ర ఏంది? నీ చరిత్ర ఏంది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజలమద్దతు, విశ్వాసం కోల్పోయిందన్నారు. ఏం సాధించాడని రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నా రన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి స్థాయిని మరిచి చిల్లర బాషా వాడుతున్నాడు అని మండిపడ్డారు. ఈ దఫా తెలంగాణ గడ్డపై నూటికి నూరు శాతం కాషాయం జెండా ఎగురబోతున్నదని రాష్ట్ర నేతలతో ప్రధాని చెప్పారని ఈటల గుర్తు చేశారు. రేపటి సభను విజయవంతం చేయాలని పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే రేపటి ఆటోడ్రైవ ర్ల బందుకు బీజేపీ మద్దతు ఉంటుందని ఈటల చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేం దర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రూరల్ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామ చంద్రారెడ్డి, బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి, రాధ ధీరజ రెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, కొప్పు ల నరసింహారెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, కళ్లెం జీవన్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 360

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 6, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో శుక్రవారం మొత్తం 360 దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంభదించి 92దరఖాస్తులు, పంచాయతీ రాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 80దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 56 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 60 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి సంబంధించి 1 దరఖాస్తు, ఇతర శాఖలకు సంబంధించి 71 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సం ఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య దేవ రాజన్ ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలు తెలుసుకుంటున్న చిన్నారెడ్డి, దివ్య.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై ఆలిండియా వెలమ సంఘం ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** వెలమలను చంపుతాం, చంపేస్తామని బెదిరిస్తూ మాట్లాడారని షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై ఆలిండియా వెలమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం నేతలు హైదరాబాద్‌లోని దోమలగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 24 గంటల్లో క్షమాపణ చెప్పకుంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అనంతరం వెలమ సంఘం ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ.. వెలమ సామాజిక వర్గాన్ని ఎమ్మెల్యే తీవ్ర పదజాలంతో దూషించారని, 24 గంటల్లో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

అవసరమైతే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. వెలమ జాతిపై షాద్ నగర్ ఎమ్మెల్యే దారుణ వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలమ జాతిని తొక్కేస్తామని, చంపేస్తామని బెదిరించారని, ఇలాంటి మాటలు సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఎమ్మెల్యే అన్ని వర్గాలను సమానంగా చూడాలని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయనపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షమాపణ చెప్పకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ కొడతామంటూ సవాల్ చేస్తున్నారని, ఎక్కడకు రమ్మంటారని వెలమ సంఘం యువ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై 13 మంది వెలమ ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. వెలమ నేతలు రాజకీయాలు వేరు,వెలమ కులం వేరని గుర్తించాలన్నారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు

# ఆర్టీసీని లాభాల బాటలో నడిపిస్తున్నాం

## 116 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారు

## పామ్ ఆయిల్ పంటలకు ప్రాధాన్యత

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు

## పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో నడపలేక మూసేస్తామన్న ఆర్టీసీని లాభాల బాట పట్టేలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని రాష్ట్ర ట్రాన్స్ ఫోర్ట్ బిసి వెల్ ఫేర్ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ఏర్పడిన తర్వాత 48 గంటల లోనే రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ ద్వారా 116 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. ఆర్టీసీ ప్రతిరోజు 60 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుందని అందులో ఉచితంగా 34 లక్షల మందిని మహిళలను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్టు తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్టీసీని నీరుగారిచేలా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కరీంనగర్ నల్గొండ జిల్లాలు వరి పండించడంలో అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంపు, పేదలకు 2 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి స్కీమ్స్ అమలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7బస్సు డిపోలు ఉన్నాయని,640 బస్సులను ప్రయాణికుల సౌకర్యం కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ ను 40 సంవత్సరాల క్రితం నిర్మించారని దానిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రూ. 5 కోట్లతో పనులు చేపట్టేలా మౌఖికంగా ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. మరో 50 సంవత్సరాలు వచ్చేంతవరకు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో కొత్త బస్టాండ్ ను పునరుద్ధరిస్తామని తెలిపారు.



హుజూర్ నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్ నగర్ లో రూ. 8 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,ఆఫీస్, రూ. 2 కోట్లతో నిర్మించే గోవిందపురం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో అదనపు గదులు,సిటీ స్కాన్, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల ఆధునీకరణ పనులు, లిఫ్ట్ ల మరమ్మతులు,కొత్త లిఫ్ట్ ల నిర్మాణాలను చేపట్టామన్నారు. మైనారిటీల కోసం షాది ఖానాలు, నూతన రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. పట్టణ శివారులోని రామస్వామి గుట్ట వద్ద 112 ఎకరాల స్థలంలో పేదల కోసం రెండు వేల పైగా గృహాలను నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పామాయిల్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నట్లు 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశామని మూడు వేల కోట్లు రైతు బీమాకు రైతు భరోసా సంక్రాంతి నుండి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోసం 60 వేల కోట్లు ఖర్చు కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వం గత ప్రభుత్వము ఎగ్గొట్టిన ఏడువేల 625 కోట్లు రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేమన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన రవి, ఆర్డీవో శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంస్కరణల బాటలో ఇంటర్ విద్య కమిషనరేట్

## కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కాలేజీలకు సిబ్బంది కోసం ప్రభుత్వానికి లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్ విద్య కమిషనరేట్ పరిధిలో సంస్కరణలను అమలు చేయాలని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇంటర్ విద్య కమిషనర్ భావించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే సంస్కరణల అమలుకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 68 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకి ప్రిన్సిపాల్స్‌ను నియమంచడం కోసం .. రాష్ట్రంలోని జూనియర్ లెక్చరర్ల సీనియారిటీ లిస్టును ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే గత రెండేళ్లగా రాష్ట్రంలో సుమారు 25 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కొత్తగా మంజూరు చేశారు. అయితే వాటిలో ఇప్పటి వరకు కేవలం 5 కాలేజీలకి మాత్రమే సిబ్బందిని మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరో 20 కాలేజీల్లో సిబ్బందితోపాటు.. జూనియర్ లెక్చరర్ పోస్టులకి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 20 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకి అవసరమైన సిబ్బందిని మంజూరు చేయాలని కోరుతూ కొత్తగా కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న యువ ఐఏఎస్ అధికారి కృష్ణ ఆదిత్య ప్రభుత్వానికి లేఖ రాసినట్టు తెలిసింది. దాంతోపాటు రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా.. వాటిలో కేవలం 7 జిల్లాలకి మాత్రమే జిల్లా ఇంటర్ విద్యాధికారుల(డీఐఈవో) పోస్టులు మంజూరు ఉన్నాయి. మరో 26 జిల్లాలకి డీఐఈవో పోస్టులను మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసినట్టు తెలిసింది. అయితే ఇందుకు సంబంధించి ప్రభుత్వం స్థాయిలో నిర్ణయం తీసుకోవడంలో ప్రధానంగా ఆర్థిక శాఖ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం 26 జిల్లాలకి నోడల్ అధికారులను నియమించి పరిపాలన పనులను కొనసాగిస్తున్నారు. వాటితోపాటు ఇంటర్ కమిషనరేట్‌తోపాటు ఇతర డీఐఈవో ఆఫీసుల్లో సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని వెంటనే వారికి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరేలా ఒప్పించినట్టు తెలుస్తోంది. కమిషనరేట్‌లో ఉద్యోగులు, సిబ్బంది కొరత లేకుండా చూడటానికి ప్రయత్నం చేస్తున్నారని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఇంటర్ విద్య శాఖలో ఉన్న వివిధ అధ్యాపక, ఉద్యోగ సంఘాలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారని సంఘాల నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలోనిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) ద్వారా ఎంపిక కాబడిన జేఎల్స్ లిస్టు ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో టీజీపీఎస్‌సీ నుంచి కమిషనరేట్‌కి వివిధ సబ్జెక్టులకి ఎంపికైన అభ్యర్థుల లిస్టును పంపించనున్నట్టు తెలిసింది. కొత్తగా 1392 మంది జేఎల్స్‌గా నియమితులైన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల వారీగా వెకెన్సీల లిస్టును తయారు చేయాలని ఇప్పటికే కమిషనర్ అందుకు సంబంధించిన అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా సంబంధిత ఉన్నతాధికారులు డీఐఈవోలకి జిల్లాల్లోని కాలేజీల్లో సబ్జెక్టుల వారీగా ఉన్న వెకెన్సీల లిస్టును తయారు చేస్తున్నట్టు సమాచారం. మరో వారం రోజుల్లో వెకెన్సీల లిస్టు కమిషనరేట్‌గా చేరే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరు నాటికి గానీ లేదా జనవరి మొదటి వారంలో గానీ రాష్ట్రంలో 1392 మంది జేఎల్స్ కొత్తగా చేరే అవకాశం ఉంది.

# తెలంగాణలో సినిమా బెనిఫిట్‌షోలు రద్దు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఓ మహిళ మృతి కారణమైన బెనిఫిట్ షోలు రద్దు చేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఓ థియేటర్‌లో పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. మరో బాలుడు చావుతో పోరాడుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఇకపై ఏ సినిమాకి కూడా బెనిఫిట్‌షోలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించింది. బెనిపిట్‌షోలు రద్దు చేస్తున్నట్టు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఇకపై ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించినట్టు తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

## అందుబాటులోకి పికప్ వ్యాన్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** దూర ప్రాంత ప్రయాణికులకు టీ ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లో ఆర్టీసీ పికప్ వ్యాన్ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. తొలి విడతలో ఈసీఐఎల్, ఎల్బీనగర్ మధ్య ఉన్న ప్రాంతాల నుంచి పికప్ వ్యాన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, కందుకూరు వెళ్లే ప్రయాణికుల కోసం ఈ వ్యాన్‌లు ఏర్పాటు చేశారు. కాప్రా మున్సిపల్ కాంప్లెక్స్, మౌలాలి హెచ్‌బి కాలనీ, మల్లాపూర్, ఎల్బీనగర్ ఎల్పిటి మార్కెట్ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉంటాయనీ, మరిన్ని వివరాలను 040 6944000 నంబరులో సంప్రదించాలని కోరింది.



# మహావీర్ హాస్పిటల్‌కు ఎల్ఐసి వైద్యపరికరాలు

## ఆహారం పంపిణీ చేసే మరో సంస్థకు వాహనం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని మహావీర్ హాస్పిటల్‌కు ఎల్ఐసీ వైద్య పరికరాలను అందించింది. ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ కార్డియోసేవ్ హైబ్రిడ్ ఆటోమటిక్ వైద్య పరికరాలను మహావీర్ ట్రస్ట్ ఛైర్మన్ మహేంద్రకుమార్ రాంకాకు అంద చేశారు. అలాగే బంజారాహిల్స్‌లో జరిగిన మరో కార్యక్రమంలో పునీత్ కుమార్ చేతుల మీదుగా హారే కృష్ణ ఉద్యమం ద్వారా వండిన ఆహారాన్ని రవాణా చేయడానికి ఉపయోగించే వాహనాన్ని విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన హెచ్‌కేఎం ఉపాధ్యక్షుడు మహావిష్ణు దాసు వాహనాన్ని స్వీకరించారు. కాగా ట్రస్ట్ 2009 నుండి వెనుకబడిన వారికి ఆహారాన్ని అందిస్తోంది. ఆయా కార్యక్రమాల్లో ఎల్ఐసి సీనియర్ అధికారులు జిబివి రామయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ 'ఇద్దరు పిల్లలు' నిబంధన ఎత్తివేయాలి

## ఉద్యమ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిమాన్‌గాంధీ నాయక్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు పిల్లలు నిబంధన ఎత్తివేసి ఇద్దరు అంతకంటే ఎక్కువ ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించిందని తెలంగాణ ప్రభుత్వం సైతం అదేతరహాలో నిర్ణయం తీసుకోవాలని 1996 స్థానిక సంస్థల ఉద్యమ కమిటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు అభిమాన్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 27 ఏండ్ల క్రితం అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి పోటీ చేసే అర్హతను నిషేధించారన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోలేని ఈ ని బంధన, కొత్తగా ఏర్పడిన తెలంగాణలోనూ కొనసాగుతున్నదన్నారు.

# స్థానిక సంస్థల్లో బిసిల జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలుచేయాలి

## ఖర్గేను కలిసిన తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి ఆ ఫలాలు అందరికీ అందేలా చూడాలని శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం ఢిల్లీలో ఖర్గేను కలిసిన వారిలో సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, బీసి సంఘం నాయకులు నాగభూషణం తదితరులు వున్నారు. తెలంగాణలో సమగ్ర బిసి కులాల సర్వేను నిర్వహిస్తున్నందుకు ప్రతిపక్ష నాయకులు, ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో మళ్ళీ కల్లుగీత వృత్తిపై నిర్బంధం కొనసాగుతుందని తక్షణమే గౌడులపై జరుగు తున్న దాడులను అరికట్టాలని మల్లికార్జునఖర్గేకు విజ్ఞప్తి చేశారు.

# ఐదేళ్లలో మారనున్న కొడంగల్ రూపురేఖలు

## విద్య, వైద్యంతోనే అభివృద్ధి.. హారేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## రూ.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## ట్రస్టు అల్పాహార వంటశాల ప్రారంభం

**కొడంగల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** విద్య, వైద్యం ద్వారా సామాన్య ప్రజానికానికి సేవ చేయడం అదృష్టమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుదీళ్ళ శ్రీధర్‌బాబు, జూపల్లి క్రిష్ణారావు, సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డిలు కొడంగల్ నియోజకవర్గంలో రూ.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్దాపనలు చేశారు. వికారాబాద్ జిల్లాలో రూ.24.11 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్దాపన గావించారు. ఇందులో బొంరాస్‌పేట్ మండలంలోని రూ.267.50 లక్షలు, దౌల్తాబాద్ మండలంలోని రూ.413.10 లక్షలు, దుద్యాల మండలంలోని రూ.13.54 కోట్లు, కొడంగల్ మండలంలోని రూ.3.76లక్షల వ్యయంతో చేపట్టే పనులకు మంత్రులు శంకుస్దాపనలు చేశారు. అనంతరం హారేకృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ అల్పాహార వంటశాల ప్రారంబించిన అనంతరం ఫౌండేషన్ తెలంగాణా అద్యక్షులు సత్యగౌర చంద్ర దాస ప్రభుజీ అద్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మనిషి అంకిత భావం, మంచి లక్ష్యంతో పని చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విద్య, వైద్యం పట్ల స్పష్టమైన అవగాహన ఉందని, ఆ దిశగానే ముఖ్యమంత్రి చొరవ సహకారంతో ఉన్నత ప్రమాణాలతో అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యాభివృద్దిలో రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఎల్లప్పుడు ఉంటుందని విద్యార్దులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్దులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన హారేకృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ సేవలను మంత్రి అభినందనీయమన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాలైన కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల, కోస్గీ, గుండుమాల్, మద్దూర్, కొత్తపల్లి మండలాల్లోని 312 ప్రభుత్వ పాఠశాలల్లోని 28వేల మంది విద్యార్దులకు అల్పాహారాన్ని అందించడం మంచి పరిణామానికి నిరద్శనమని మంత్రి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్యావిధానంలో ఎన్నో మార్పులు తీసుకువస్తు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న హారే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుకబడి ఉన్న పాలమూరు జిల్లాను అభివృద్ధి పరిచేందుకు ఎన్నో ప్రణాళికతో ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య పనులతో పాటు రైతాంగ సోదరులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాం స్కృతిక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన పాలమూరుకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో సాగునీటి ప్రాజెక్టులతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హారే కృష్ణ మూవ్ మెంట్ సేవలు రాష్ట్రం నలుమూలల రావాలని తన కోరికను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మేన్ గురునాథ్‌రెడ్డి, వయాట్రీస్ హెడ్ మిచెల్ డొమానికా, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నరారాయణరెడ్డి, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, పరిగి, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు రాం మోహన్‌రెడ్డి, వీరపల్లి శంకర్, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మేన్ పటేల్ రామేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో విద్యార్థులకు అల్పాహార వంటశాలను ప్రారంభిస్తున్న మంత్రులు

# అదరగొట్టిన ఎయిర్ షో

## ట్యాంక్‌బండ్ పరిసరాల్లో విన్యాసాలతో అబ్బురపరచిన యుద్ధ విమానాలు



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్ పరిసరాలు శుక్రవారం సాయంత్రం యుద్ధ విమానాల అద్భుత విన్యాసాలతో దద్దరిల్లాయి. ఈ నెల ఎనిమిదవ తేదీన నెక్లెస్ రోడ్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైన సందర్భంగా జరగనున్న విజయోత్స వాలను పురస్కరించుకుని ఎయిర్ షోను ఏర్పాటు చేయడం తెలిసిందే. ఇందుకోసం హకీంపేట్‌లోని వైమానిక దళానికి చెందిన ఐదు యుద్ధ విమానాలు గురువారం నాడు రిహార్సల్ నిర్వహించగా శుక్రవారం మధ్యాహ్నం మూడు గం టల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ట్యాంక్‌బండ్ పరిసరాలలో అతి తక్కువ ఎత్తు మొదుకొని, ఆకాశంలో అమాంతం దూసుకుపోయిన దృశ్యాలు చూపరులను కట్టివేశాయి. ఒకేసారి ఐదు విమానాలు ఒకదాని వెనుక మరొకటి, ఒకదాని పక్కన ఇంకోటి ఇలా భిన్న ఆకారాలుగా వుండి చెవులు చిల్లులు పడేలా శబ్దం చే స్తూ కింది నుంచి పైకి, పై నుంచి కిందకు క్షణాల వ్యవధిలో దూసుకుపోయిన తీరు రహదారులపై వాహనాలో వెళుతున్న వారు స్థానిక బస్తీలలో నివసించే వారిని ఆ కట్టుకున్నాయి. యుద్ధ విమానాల విన్యాసాలను తిలకించేందుకు ట్యాంక్‌బండ్‌పై వాహనదారులు తమ వాహనాలను ఆపి మరి కొద్దిసేపు చూశారు. ఈ సందర్భంగా టా ్యంక్‌బండ్‌పై వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బందులు కలిగాయి. కొన్నిసార్లు యుద్ధ విమానాలు అతి తక్కువ ఎత్తులో వాయు వేగంతో దూసుకు వస్తుంటే ఇళ్లలోకి ఎక్కడ వచ్చేస్తాయేమోనని ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. యుద్ధ విమానాల ఎయిర్ షో ఆదివారం వరకు వుండనుంది. ఎయిర్ షో అనంతరం విమానాలు హకీంపేట్ వైమానిక స్థావరానికి తి రిగి వెళ్లాయి. కాగా ఆదివారం నాడు మరిన్ని విమానాలతో భారీగా ఎయిర్ షో జరగనుంది. ఈ ఎయిర్ షోకు సిఎం రేవంత్ రెడ్డి సహా వైమానిక దళ అధికారులు సైతం పాల్గొననున్నారు.

# ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినిఆత్మహత్య

**హైదరాబాద్ (దుండిగల్), డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా, ధారూర్ మండలం, మైలారం కొత్తతాండాకు చెందిన విప్లవత్ బలరామ్, కవిత దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. దంపతులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెద్ద కూతురు శ్రావణి(18) దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తూ కళాశాల వసతి గృహంలో ఉంటుంది. ఇటీవల స్వగ్రామంకు వెళ్ళిన శ్రావణి రెండు రోజుల క్రితం కళాశాలకు వచ్చింది. శుక్రవారం ఉదయం తరగతి గదులకు వెళ్ళకుండా వసతి గృహంలోని తన గదిలో ఉంది. మధ్యాహ్నం 1గంలకు భోజన సమయంలో సహ విద్యార్థులు వచ్చి తలుపు తట్టగా ఎంతకీ తీయకపోవడంతో నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో వారు వచ్చి తలుపులు పగులగొట్టి చూడగా శ్రావణి తన గదిలోని ఫ్యాన్‌కు చున్ని సహాయంతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటానస్థలికి చేరుకొని మృతదేహాన్ని సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు. శ్రావణి గదిలో సూసైడ్ నోట్ లభించిందని అందులో కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు రాసి ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.


శ్రావణి (ఫైల్)

**నా కూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికి కాదు : తల్లిదండ్రులు**

కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందుకున్న శ్రావణి తల్లిదండ్రులు బలరామ్, కవితతోపాటు బంధువులు సాయంత్రం 5గంలకు కళాశాల వద్దకు చేరుకున్నారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికి కాదు.. నిర్వాహకుల నిర్లక్ష్యం వలనే చనిపోయింది.. సాక్ష్యాలు లేకుండా చేయడానికి నిర్వాహకుల బంధువులకు చెందిన వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారని ఆరోపించారు. కాగా, కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య విషయం తెలుసుకున్న అడిషినల్ డిసిపి పురుషోత్తం, ఏసిపి శ్రీనివాస్‌రెడ్డిలు అక్కడి చేరుకొని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పసుపు, కొబ్బరి బోర్డుల ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యకలాపాలు, ఖమ్మం జిల్లాలో కొబ్బరి బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన అయిన సందర్భంలో వ్యవసాయం రంగంలో సాధించిన విజయాలు, పురోభివృద్ధిపై శుక్రవారంనాడు మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పామాయిల్ బోర్డు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ పామాయిల్ బోర్డును తెలంగాణలో ఏర్పాటు చేయాలని కేంద్రానికి ఇప్పటికే పలుమార్లు సూచించామన్నారు. సంక్రాంతి తరువాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తామని వ్యవసాయ మంత్రి స్పష్టత ఇచ్చారు.

కాగా రుణ మాఫీతో రైతు కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ కొండంత అండగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 35 శాతం కేవలం వ్యవసాయ రంగానికి కేటాయించామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, సాహసోపేతంగా రైతు రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో సువర్ణాధ్యా యమని అన్నారు.

# అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి స్పీకర్, మండలి చైర్మన్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బిఆర్ అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ఆవరణలోని ఆయన విగ్రహానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, అసెంబ్లీ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ దయానంద్, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ అధికారులు కూడా పాల్గొన్నారు.

# గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదన్న సుప్రీంకోర్టు

## కోర్టుల జోక్యంతో నియామకాల ప్రక్రియ ఆలస్యం

## గ్రూప్-1 కేసులను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్-1 అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్టయింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ వేసిన పిటిషన్‌ను సుప్రంకోర్టు శుక్రవారం కొట్టేసింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వాహణకు తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీజీపీఎస్సీ జారీ చేసిన కొత్త నోటిఫికేషన్ చట్టవిరుద్ధమని హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పిటిషన్‌లో పేర్కొన్న అభ్యర్థులు.. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు.

అయితే అభ్యర్థులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నరసింహా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున .. గ్రూప్-1 వాయిదా అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవరసమని ధర్మాసనం తేల్చి చెప్పింది. కోర్టుల జోక్యం వల్ల ఉద్యోగ నియామకాల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇప్పటికే గ్రూప్-1 మెయిన్స్‌కి సంబంధించిన పరీక్షలను టీజీపీఎస్సీ అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను సైతం ఫిబ్రవరిలో వెల్లడిస్తామని ఇప్పటికే టీజీపీఎస్సీ ప్రకటించింది. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో.. ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీకి మార్గం సుగమం అయింది.

# బిఆర్ఎస్ పదేళ్లు చేయలేని అభివృద్ధి చేసిచూపాం

## సోనియాగాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారం

## పిసిసి చీఫ్ మహేష్‌కుమర్‌గౌడ్




**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్ళు చేయలేని అభివృద్ధిని సంక్షేమాన్ని కాంగ్రెస్ నాయకత్వంలో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరకాలంలోనే చేసిచూపిందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత ప్రియతమ నాయకురాలు సోనియాగాంధీ 78 వ జన్మదినోత్సవాలను 9న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సోనియా గాంధీ కృషి లేనిదే తెలంగాణ స్వప్నం సాకారం కాపోయేదని అని అభిప్రాయపడ్డారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫి పేరుతో వడ్డీకూడా మాఫీ చేయలేకపోయిందని రెండులక్షల రుణమాఫి చేసి కాంగ్రెస్ ఏడాదిలో చేసి చూపించిందని ఆయన తెలిపారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అహంకార ధోరణి వీడలేదు ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ పగటి కలలు కంటున్నారు అని ఎద్దేవా చేశారు. లక్షల కోట్లు దోపిడీ చేసిన మీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎలా అనుకుంటున్నారు అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని ఆయన అన్నారు.

తెలంగాణ కోసం కేటీఆర్, కవిత ఏం త్యాగం చేశారని రాజీవ్ గాంధీ గారి గురించి మాట్లాడుతున్నారని ఆయన నిలదీశారు. కేటీఆర్‌కు దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ దోచుకున్న కుటుంబం ఏదైనా ఉందంటే అది కేసిఆర్ కుటుంబమే అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ హయంలో తెలంగాణ వెనకకు నెట్టి వేయ బడిందని ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా అనుభవించలేని స్వేచ్ఛ కొరవడిందని ఆయన గత పదేళ్ళఅనుభవాన్ని నెమరేసుకున్నారు. సీఎం రేవంత్ హయంలో స్వేచ్ఛకు కొదువ లేదు అని ఆయన అన్నారు. కౌశిక్ రెడ్డి వాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది. చట్టం ఎవరికి చుట్టం కాదు అని ఆయన అన్నారు. పదేళ్ల నిరంకుశ పాలన కు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారుఅని అన్నారు. కేసిఆర్, కేటీఆర్ తప్ప బిఆర్ఎస్ పార్టీలో ఎవరుకూడ ఉండలేని పరిస్థితినెలకొంది. ప్రతిపక్ష నాయకుడిని ఫాం హౌస్ లో బంధించి కేటీఆర్, హరీష్ పిల్ల చేష్టలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. లా అండ్ ఆర్డర్ డిస్టబ్ చేస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు.

# సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో పోలీసుల వైఫల్యం లేదా?

# సినిమా థియేటర్ల వద్ద భద్రత డొల్ల!

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సినిమా థియేటర్ల వద్ద భద్రత హుష్ పటాక్ అన్నట్లుగా, తూతూ మంత్రం తరహాలో వున్నట్లుగా సంధ్య సినిమా థియేటర్ వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన తేటతెల్లం చేసింది. థియేటర్లలో ఈ తరహా ఘటనలు ఇంతకు ముందు కూడా పలుమార్లు జరిగినా పోలీసులు కా నీ నిర్వాహకులు కానీ సినీ వర్గాలు కానీ పాఠాలు నేర్వలేదని తాజా ఉదంతం మరోమారు స్పష్టం చేసింది. ఈ ఘటనలో తమ వైఫల్యం లేదని పోలీసులు చెబుతునా ్న క్షేత్రస్థాయిలో వున్న పరిస్థితులు దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న దాని ప్రకారం చిక్కడపల్లి, దోమలగుడా పోలీసు స్టేషన్లకు అత్యం త సమీపంలో వున్న సంధ్య థియేటర్ వద్ద బుధవారం రాత్రి పుష్ప 2 ప్రీమియర్ షోకు రెండు గంటల ముందు నుంచే అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చినా ఈ వి షయం గురించి పోలీసులు పెద్దగా పట్టించుకోక పోవడం వల్లే చివరకు తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో ఒక మహిళ మరణించగా ఆమె తొమ్మిదేళ్ల కుమారు డు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో ఐసియులో కొట్టుమిట్టాడుతున్నాడు.

సినిమా థియేటర్లలో ఇదివరకు వున్నంతగా ప్రేక్షకుల సందడి ఇప్పుడు లేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ క్రమంలోనే అనేక థియేటర్లు వాణిజ్య సముదాయాలుగా, అపార్ట్‌మెంట్లుగా మారిపోయాయి. ఇంకొన్ని మల్టీప్లెక్స్‌గా రూపాంతరం చెందాయి. ఇక థియేటర్లలో పెద్ద హీరోల సినామాల విడుదల సందర్భంగా హంగామా వుంటుండగా ఇతర హీరోల సినిమాల విడుదల సమయంలో పెద్దగా హడావిడి వుండడం లేదనేది కూడా విదితమే. ఈ పరిస్థితి అన్నిచోట్ల వుండడం విశేషం. ఈ క్ర మంలోనే చాలా థియేటర్లు అద్దె కూడా చెల్లించలేకుండా వున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. ఇంకోవైపు వున్న అ ంశాలు భద్రతకు సంబంధించినవి అనేకం వున్నాయి. జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పురాతన థియేటర్లు చాలావరకు ఇప్పటికీ కొనసాగుతుం డడం గమనార్హం. ఈ థియేటర్ల వద్ద బడా హీరోల సినిమాల విడుదల సమయంలలో ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోతుంటాయి. ఈ సమయంలోనే భద్రతకు సంబంధించిన ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. థియేటర్‌లో సీట్లకు సరిపడినంత టికెట్లు అమ్మాల్సి వున్నా కొన్నిచోట్ల ఎక్కువ టికెట్లు అమ్మి అదనంగా కొన్ని కుర్చీలు వేస్తున్న ఉదంతా లు కోకొల్లలు. వివిఐపిలు, విఐపిలు వచ్చినపుడు, లేదా థియేటర్ల నిర్వాహకులకు తెలిసిన వారు వచ్చినపుడు హాల్ నిండిపోతే ఇటువంటివి కనిపిస్తుంటాయి. ఇక బడా హీరోల సినిమాల విడుదల సందర్భంగా, ప్రీమియర్ షోల సందర్భంగా ప్రేక్షకుల రద్దీ మరింత ఎక్కువగా వుండడం తెలిసిందే. ఇటువంటి సందర్భాలలో థియేటర్లలో వుండే సిబ్బంది ప్రేక్షకులను కంట్రోల్ చేయడం అంత సులభం కాదు. ఈ సమయంలో కచ్చితంగా పోలీసు బందోబస్తు అవసరం వుంది. ఇదే సమయంలో పోలీసులు సైతం థియేటర్ల వద్ద రద్దీ ఎక్కువగా వుండే సమయంలో అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా చూడాల్సి న ముందుగానే భద్రతా చర్యలు చేబట్టాల్సి న అవసరం కూడా వుంది. కానీ సంధ్య థియేటర్ వద్ద బుధవారం రాత్రి పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ నిర్వాహకులతో పాటు పోలీసులు సైతం భద్రత ను గాలికి వదిలేశారని తొక్కిసలాట ఘటన తేటతెల్లం చేసింది. ప్రీమియర్ షోకు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని వచ్చిన ప్రేక్షకులు థియేటర్‌కు నిర్వాహకులు చెప్పి న సమయానికే వచ్చారు. ఆ తరువాత ప్రేక్షకులు థియేటర్లోకి వెళ్లసాగారు. ఈ సమయంలోనే హీరో అల్లు అర్జున్ తన వ్యక్తిగత భద్రత సిబ్బందితో కలిసి థియేటర్‌కు వ చ్చారు. అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు ప్రేక్షకులు ఒక్కసారిగా ఎగబడడంతో పరిస్థితి అదుపు తప్పి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో ఒక మహిళ మరణించగా తొమ్మిదేళ్ల ఆమె కుమారుడు చావుబతుకుల మధ్య ఐసియులో వున్నాడు. ఇదే ఘటనలో మరికొందరు గాయపడ్డారు. కాగా ఈ ఘటనలో తమ వైఫల్యం లేదని పోలీసులు ఒక రోజు తరువాత ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ నిర్వాహకులు హీరో అల్లు అర్జున్ రాక గురించి తమకు ముందుగా సమాచారం ఇవ్వలేదని ఇదంతా వారి తప్పిదమని, ఇందుకుగాను అల్లు అర్జున్, ఆయన బాడీగార్డులతో పాటు నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

థియేటర్ నిర్వాహకులు ఈ ఘటన దురదృష్టకరమని తెలిపారు. దీనిపై వారు విచారం వ్యక్తం చేశారు. పుష్ప 2 నిర్మాతలు సైతం ఇదే విషయాన్ని తెలిపారు. ఇలా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తమ తప్పులేదని అందరు తప్పించుకున్నారు. వాస్తవాన్ని పరిశీలిస్తే ప్రత్యక్ష సాక్షుల కథనం చూస్తే ఈ ఘటనలో మొదటగా పోలీసుల వైఫల్యం వుంది. బడా హీరో సినిమా విడుదల సందర్భంగా థియేటర్ల వద్ద కచ్చితంగా హడావిడి వుంటుందని పోలీసులకు ముందుగానే సమాచారం వుంటు ంది. ఈ సందర్భంగా థియేటర్ల నిర్వాహకులతో మాట్లాడి థియేటర్లకు హీరోలతో పాటు ఇంకా ఎవరైనా వస్తున్నారా...? అనే విషయాలను ముందుగానే తెలుసుకోవా ల్సి వుండగా దీనిని పోలీసులు పట్టించుకోలేదన్న విమర్శలు వున్నాయి. ఇక థియేటర్ వద్ద బందోబస్తు కూడా తూతూ మంత్రంగా వుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాటను నివారించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇంత జరిగిన తరువాత పోలీసులు ఈ ఘటనలో తమ వైఫల్యం లేదని, ని ర్వాహకుల తప్పు వుందని చెప్పడం విశేషం. ఇక నిర్వాహకులు పోలీసులతో సమనవ్యంగా వ్యవహరించి వుంటే ఈ తొక్కిసలాట జరిగి వుండేది కాదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

